www.vishalabharati.com
epaper:vishalabharati.com
TELANGANA POLITRICKS
పాలిట్రిక్స్
2023-2024
విశాల భారతి
vishalabharathi Telugu Daily
మంగళవారం, 31.10. 2023
హైదరాబాద్
2PM EDITON

పాలిట్రిక్స్

గులాబీ 'ఆకర్ష్'!

- కాంగ్రెస్, బీజేపీ ఓట్లు చీల్చడమే టార్గెట్
- అసంతృప్తులు లొల్లి షురూ చేస్తే అందుకునుడే..
- గులాబీ ఉచ్చులో పాత ఉద్యమకారులు, సీనియర్లు
- కేసీఆర్ స్ట్రాటజీ లో భాగంగానే బీఆర్ఎస్‌లో చేరికలు
- ఇతర పార్టీలలో టికెట్లు రానోళ్లందరికీ కారులోకి ఆహ్వానం
- బీజేపీ, కాంగ్రెస్ థర్డ్ లిస్ట్ తర్వాత బీఆర్ఎస్‌లోకి మరికొందరు?

విశాల భారతి, స్టేట్‌బ్యూరో :

కాంగ్రెస్, బీజేపీ పార్టీలలో సీట్లు రాని అసంతృప్త నేతలను చేర్చుకోవడమే లక్ష్యంగా అధికార పార్టీ ఆపరేషన్ గులాబీ కొనసాగుతోంది. మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు లు స్వయంగా వెళ్లి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ లోని అసంతృప్తులను, టికెట్ ఆశించి భంగపడ్డ వారిని తమ పార్టీలో చేర్చుకోవడం ద్వారా ఆయా పార్టీల ఓటు బ్యాంకుకు గండి కొట్టొచ్చనేది గులాబీ పార్టీ వ్యూహంగా కనిపిస్తోంది. ఇదంగా కేసీఆర్ వ్యూహంలో భాగంగానే సాగుతున్నట్లు సమాచారం.

జోరుగా ఆహ్వానాలు.. చేరికలు

మరో వైపు పాత ఉద్యమకారులను పార్టీలోకి ఆహ్వానించే ప్రయత్నాలు కూడా జోరందుకున్నాయి. మొన్నటికి మొన్న చెరుకు సుధాకర్, జిట్టా బాలకృష్ణారెడ్డి తదితరులను బీఆర్ఎస్ తన కారులో కూర్చోబెట్టుకుంది. తాజాగా జూబ్లీ హిల్స్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ టికెట్ ఆశించి భంగపడ్డ విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డిలు కారు ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నారు. మొన్నటి వరకు ఎవని పాలయ్యిందిరో తెలంగాణ.. ఎవ డేలుతున్నడురో తెలంగాణ అంటూ కేసీఆర్ కు వ్యతిరేకంగా రాగాలు కట్టిన ఏపూరి సోమన్న గులాబీ గూటికి చేరగా.. సోమవారం దరువు ఎల్లన్న గులాబీ గూటికి చేరాడు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నుంచి పొన్నాల లక్ష్మయ్య, రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, చెరుకు సుధాకర్, జిట్టా బాలకృష్ణారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి లు కారెక్కగా.. బీజేపీ నుంచి పీ చంద్రశేఖర్, ఊదరి గోపాల్, రమాదేవి లు గులాబీ కండువాలు కప్పుకున్నారు.

సామాజిక వర్గం కీలకం

ఈ ఎన్నికల్లో సీట్లు ఇవ్వని కారణంగా అధికార బీఆర్ఎస్ పార్టీపై గుర్రుగా ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని కూల్ చేసే రాజకీయాలు ఊపందుకున్నాయి. వరుసగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగ సంఘాల నాయకుడు మామిళ్ల రాజేందర్ (రెండేళ్ల సర్వీస్ ఉండగానే వీఆర్ఎస్ ఇప్పించి మరీ చేర్చుకుంది), అంబర్ పేట శంకర్, బిత్తిరి సత్తి అలియాస్ రవి కుమార్ ను పార్టీలో చేర్చుకొని ముదిరాజ్ లకు న్యాయం చేస్తామని బిల్డప్ రాజకీయాలు చేస్తున్నది. మరోవైపు బీజేపీ, కాంగ్రెస్ థర్డ్ లిస్ట్ రిలీజ్ చేస్తే మరికొంత మంది నాయకులు కారెక్కుతారని ఆ పార్టీకి చెందిన ముఖ్యనేతలు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తుండటం గమనార్హం.

చంద్రబాబుకు మధ్యంతర బెయిల్

- స్కిల్ కేసులో స్వల్ప ఊరట
- షరతులతో కూడిన బెయిల్
- అనారోగ్యకారణాలతోనే..



విశాలభారతి, హైదరాబాద్: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా రాజమండ్రి జైలులో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు కాస్త ఊరట లభించింది. ఆరోగ్య సమస్యల దృష్ట్యా ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ ఏపీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో 52 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎట్ట కేలకు స్వల్ప ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆయన ఆరోగ్యం దృష్ట్యా సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తున్న హైకోర్టు తీర్పునిచ్చింది. నవంబర్ 24వ తేదీ దాకా ఈ మధ్యంతర బెయిల్ వర్తించనుంది. ఆ రోజు సాయంత్రం తిరిగి సరెండర్ అవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది బెయిల్ మాత్రమేనని, విచారణపై ఎలాంటి ప్రభావం ఉండదని న్యాయనిపుణులు చెప్తున్నారు. చంద్రబాబు వయసు, ఆరోగ్య సంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకుని బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌పై సోమవారం జరిగిన విచారణలో చంద్రబాబు తరపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదించారు. చంద్రబాబు కాటారాక్ట్ సమస్య గురించి ఇటీవల స్వల్ప వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆయనకు కాటారాక్ట్ ఆపరేషన్ చేయాలని టీడీపీ నాయకులు చెప్తుంటే, వెంటనే చేయాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పినట్టు అధికారులు చెప్తూ వచ్చారు. విచారణలో భాగంగా వాదనలు విన్న హైకోర్టు... నవంబర్ 24 దాకా మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ వచ్చినందున ఈ సాయంత్రమే బయటకు వచ్చే అవకాశం ఉంది. స్కిల్ డెవలప్మెంట్ కేసులో 52 రోజులుగా రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబుకు ఎట్టకేలకు స్వల్ప ఊరట లభించింది. ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. ఆయన ఆరోగ్యం దృష్ట్యా సుమారు 4 వారాల మధ్యంతర బెయిల్ ఇస్తున్న హైకోర్టు తీర్పునిచ్చింది. నవంబర్ 24వ తేదీ దాకా ఈ మధ్యంతర బెయిల్ వర్తించనుంది. ఆ రోజు సాయంత్రం తిరిగి సరెండర్ అవాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇది బెయిల్ మాత్రమేనని, విచారణపై ఎలాంటి ప్రభావం ఉండదని న్యాయనిపుణులు చెప్తున్నారు. చంద్రబాబు వయసు, ఆరోగ్య సంబంధిత సమస్యలను దృష్టిలో పెట్టుకుని బెయిల్ ఇవ్వాలన్న పిటిషన్‌పై సోమవారం జరిగిన విచారణలో చంద్రబాబు తరపు న్యాయవాదులు సుదీర్ఘంగా వాదించారు. చంద్రబాబు కాటారాక్ట్ సమస్య గురించి ఇటీవల స్వల్ప వివాదం జరిగిన సంగతి తెలిసిందే. ఆయనకు కాటారాక్ట్ ఆపరేషన్ చేయాలని టీడీపీ నాయకులు చెప్తుంటే, వెంటనే చేయాల్సిన అవసరం లేదని వైద్యులు చెప్పినట్టు అధికారులు చెప్తూ వచ్చారు. విచారణలో భాగంగా వాదనలు విన్న హైకోర్టు... నవంబర్ 24 దాకా మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మధ్యంతర బెయిల్ వచ్చినందున ఈ సాయంత్రమే బయటకు వచ్చే అవకాశం ఉంది. ఆరోగ్య కారణాల రీత్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు తరపు లాయర్లు కోరారు. చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వర్చువల్ వాదనలు వినిపించారు. చంద్రబాబు వయసు, ఆరోగ్యం దృష్ట్యా బెయిల్ విజ్ఞప్తి పరిశీలించాలని కోరారు. కంటికి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారన్నారు. చంద్రబాబు 50 రోజులకుపైగా జైలులో రిమాండ్‌లో ఉన్న అంశాన్ని న్యాయవాదులు వివరించారు. అనారోగ్య సమస్యలతో చంద్రబాబు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు గతంలో ఒక కంటికి ఆపరేషన్ జరిగిందని.. రెండో కంటికి ఆపరేషన్ అవసరమని వైద్యులు చెప్పిన అంశాన్ని కోర్టుకు నివేదించారు. హైకోర్టుకు దసరా సెలవులకు ముందు పదే పదే బెయిల్ పిటిషన్లపై వాయిదాలు పడ్డాయి. తర్వాత విచారణ వాయిదా వేశారు. వెకేషన్ బెంచ్‌లో విచారణ జరిగినా న్యాయమూర్తి నాట్ బిఫోర్ మీ చెప్పటంతో కేసు వాయిదా పడింది. ఏసీబీ కోర్టు బెయిల్ నిరాకరించడంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యం విచారణకు రాగా చంద్రబాబుకు సంబంధించిన మెడికల్ రిపోర్టులను కోర్టు ముందు ఉంచాలని జైలు అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

లెక్క తేల్చేది వీళ్లే?!

తెలంగాణలో భారీగా పెరిగిన యువ ఓటర్లు

- మొత్తం ఓటర్లలో 50 శాతం వారే..
- కొత్త ఓటర్లు 17,01,087 మంది
- తెలంగాణ ఎన్నికల్లో వారిదే కీలక పాత్ర
- యువ ఓటుపై పార్టీల స్పెషల్‌ఫోకస్
- వారిని మచ్చిక చేసుకునే దిశగా పావులు
- అధికార బీఆర్ఎస్ పుట్టి ముంచుతారని సంకేతాలు!

విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి:

ప్రశ్నించేతత్వం, ఉడుకు రక్తం, సమకాలీన పరిస్థితులను అర్థం చేసుకునే యువత ఓటు ప్రజాస్వామ్యానికి అత్యంత కీలకం. ఓటుస్వామ్యాన్ని నిలబెట్టే విషయంలో వీరి అవసరం రాష్ట్ర వ్యాప్తంగా స్పష్టంగా కనిపిస్తోంది. ఎప్పుడు ఏ తరహా ఎన్నికలు జరిగినా యువత పాత్ర కీలకం. రాజకీయాలను శాసించే స్థాయిలో వీరి ఓటు బ్యాంకు దండిగానే ఉంటుంది. 18 ఏండ్ల కొత్త ఓటరు మొదలు, ఇప్పటి వరకు కొన్ని ఎన్నికల్లో ఓట్లు వేసిన అనుభవం ఉన్న 39 ఏళ్లలోపు వారి సంఖ్య రాష్ట్రంలో గణనీయంగా ఉంది. రాష్ట్రంలో మొత్తం 3,17,17,389 మంది ఓటర్లలో సగం మంది.. అంటే 1.5 కోట్ల వరకు 18 నుంచి 40 ఏండ్ల లోపు వారే ఉన్నారు.

మహిళా ఓటర్ల ప్రభావం కూడా..

రాష్ట్ర వ్యాప్తంగా పురుషులతో సహా మహిళా ఓటర్లు కూడా సరిసమానంగా ఉన్నారు. వీరి ప్రభావం కూడా ఈ సారి గణనీయంగా ఉండనున్నట్లు అర్థమవుతోంది. 18-39 యేళ్ల మధ్య వయసు కలిగిన మహిళా ఓటర్లు భారీగానే ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి అక్టోబరు మధ్య వీరిలో 66 శాతం మంది కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. అంటే ఏకంగా 20 లక్షల మంది కొత్తగా నమోదు చేసుకోవడం గమనార్హం. గతంలో అర్హత ఉన్న ఓటు హక్కు నమోదు చేసుకోవడానికి ఇబ్బంది పడాల్సి వచ్చేది. మీ సేవా కేంద్రాలు, ఇంటర్నెట్ సెంటర్లకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాల్సి వచ్చేది. ఈ తంతంగం అంతా ఎందుకు అనుకుని చాలా మంది అర్హులు ఓటు నమోదు చేసుకునే వారు కాదు. దీనికి తోడు ఓటు నమోదుపై అవగాహన కార్యక్రమాలు తక్కువగా ఉండేవి. ఎంతో మంది నిరక్షరాస్యులు ఓటు హక్కు పొంద లేకపోయారు. అయితే ఈసారి ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఆలోచించింది. అర్హత ఉన్న వారు ఓటు హక్కు పొందే మార్గాలను ఓటర్ల దరికి చేర్చింది. ఇంటి వద్ద కూర్చుని సెల్‌ఫోన్లో దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. చేతిలో స్మార్ట్ ఫోన్ ఉండి, ఓటు హక్కుకు అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా సీవిజిల్ మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. అంతే కాకుండా ట్విటర్, ఫేస్‌బుక్, వాట్సప్, యూట్యూబ్‌లలో విస్తృత ప్రచారం కల్పించింది. ఓటు హక్కు ఎలా పొందాలో సూచించే వెబ్‌సైట్లతోపాటు యూట్యూబ్‌లోనూ తెలుగులో వివరించే వీడియోలుగా అందుబాటులోకి వచ్చాయి. ఈ అవకాశాలను చక్కగా వినియోగించుకున్న యువతీ, యువకులు పెద్ద ఎత్తున ఓటర్లుగా మారారు.

ఫలితాలను డిసైడ్ చేసేది వాళ్లే

గత ఎన్నికల్లో తెలంగాణలో 15 నియోజకవర్గాల్లో తక్కువ ఓట్ల మెజారిటీతో అభ్యర్థుల భవిత తారుమారైంది. వీటిలో ఎక్కువగా 3 వేల నుంచి 5 వేల ఓట్ల తేడా ఉన్నవే. ఈ సారి యువత భారీగా ఓట్లు నమోదు చేసుకోవడంతో ఆసక్తి ఏర్పడింది. కొత్తగా ఓటు వచ్చిన యువత ఎటువైపు మొగ్గుచూపుతుందో అనే చర్చ విస్తృతంగా నడుస్తోంది. కొన్నిచోట్ల గెలుపోటములను యువ ఓటర్లే శాసించే స్థాయిలో ఉన్నారు. ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో యువ ఓటర్లు పెద్ద ఎత్తున ఉన్నారు. దాంతో రాజకీయ పార్టీలు కొత్త ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయి. యువజన సంఘాలను ఏర్పాటు చేసి, యూనివర్సిటీలు, ఇంజినీరింగ్, మెడికల్, ఫార్మా కళాశాలలున్న ప్రాంతాల్లో ప్రచారం ప్రారంభించాయి. రాష్ట్రంలో యువ ఓటర్ల సంఖ్య భారీగా పెరిగింది. జనవరి 5 నాటికి 18-19 ఏళ్ల మధ్య ఉన్న ఓటర్లు 2,78,650 మంది ఉండగా అక్టోబర్ నాటికి ఆ సంఖ్య 8,11,640కి చేరింది. ఇందులో యువతులు 3,45,471 మంది ఉండగా యువకులు 4,66,067 మంది ఉన్నారు.

బీఆర్ఎస్‌పుట్టి ముంచుతారా?

రాష్ట్రంలో అభ్యర్థుల భవిష్యత్తును నిర్ణయించేది వీరే. నిర్ణేతలుగా యువతరం మారుతుండడం సరికొత్త పరిణామం. దీంతో అన్ని పార్టీలు, ఆ పార్టీలకు చెందిన నాయకుల దృష్టంతా యువతపైనే ప్రధానంగా కేంద్రీకృతమై ఉంటుంది. వీరిని ఆకట్టుకునే వ్యూహాలను బట్టి వారి గెలుపోటములు నిర్ణయమవుతాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో యువత ఓటర్ల చూపు ఎటువైపు ఉండబోతోందనే విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ప్రతిపక్ష పార్టీల ఆశావహులు యువత ఓటర్లను ఆకట్టుకునే దిశగా తమ ప్రచార వ్యూహాలకు పదును పెడుతున్నారు. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్‌కు యువత భయం పట్టుకుంది. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో రాష్ట్రం తెచ్చుకుంటే.. పదేండ్ల పాలనలో యువతను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఉద్యోగ నోటిఫికేషన్లు, ఎగ్జామ్స్ నిర్వహణలో పూర్తిగా విఫలమైంది. దీంతో ఉద్యోగాల కోసం ఎన్నో కళలు కన్న యువత భవిష్యత్‌ప్రశ్నార్థకమైంది. ఇప్పుడు ఎన్నికల వేళ బీఆర్ఎస్ ప్రభుత్వం దిద్దుబాటు చర్యలకు పూనుకున్నా.. యువత తగ్గే పరిస్థితి కనిపించడం లేదు. ఏది ఏమైనా యువకులు, నిరుద్యోగులు బీఆర్ఎస్‌పుట్టి ముంచుతారనే వార్తలే వస్తున్నాయి.

కాంగ్రెస్‌లో యువ అభ్యర్థులు!

- పాలకుర్తి నుంచి యశస్వినిరెడ్డి
- మెదక్ నుంచి మైనంపల్లి రోహిత్
- 26 ఏండ్లకే ఇద్దరికి ఎమ్మెల్యే టికెట్లు

విశాల భారతి, స్టేట్‌బ్యూరో ప్రతినిధి:

ఎన్నికల పోటీదారుల సగటు వయస్సు, కొత్త 'యువ' చుట్టూ తిరుగుతోంది. ఈ సారి టీఎస్ కాంగ్రెస్ ఇద్దరు పిన్నవయస్కులకు పార్టీ టికెట్లు కేటాయించింది. కాంగ్రెస్‌పార్టీ ఇప్పటి వరకు 100 మంది అభ్యర్థులను ప్రకటించింది. అయితే ఇందులో ఆ ఇద్దరు అభ్యర్థులు కాస్తా స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నారు. ఎందుకంటే ఇద్దరూ 26 ఏండ్లకే.. ఎమ్మెల్యే అభ్యర్థులుగా బరిలో దిగుతున్నారు. వారెవరో కాదు.. కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి కోడలు మామిడాల యశస్విని కాగా.. మరొకరు మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే, సీనియర్ నేత మైనంపల్లి హన్మంతరావు కుమారుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్. మెదక్‌నుంచి రోహిత్ బరిలో దిగుతుండగా.. పాలకుర్తి నుంచి యశస్వినిరెడ్డి బరిలోకి దిగుతున్నారు. అయితే ఎప్పుడూ సీనియర్లు, అనుభవానికి ప్రాధాన్యమిచ్చే కాంగ్రెస్‌పార్టీ రాజకీయాల్లో యువతను ప్రోత్సహించడం శుభపరిణామమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. గతమంతా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల సగటు వయస్సు 60 ఏండ్లుగా ఉండేది. కానీ ఈ సారి దాదాపుగా అభ్యర్థుల సగటు వయస్సు 45గా ఉండడం విశేషం. కాంగ్రెస్‌కు చెందిన చాలా మంది అభ్యర్థులు 40 నుంచి 60 ఏండ్ల మధ్య ఉన్నారు. గత కొంతకాలంగా కాంగ్రెస్‌పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ తోపాటు కాంగ్రెస్ పార్టీలోకి యువరక్తం ఎక్కించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ యువతను ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తోంది. క్రమంగా సీనియర్లను ఒక్కొక్కరిగా నెమ్మదిగా పక్కను పెడతారనే వాదన వినిపిస్తోంది. తనకు కొత్త టీమ్ కావాలని రాహుల్ కూడా ఆశిస్తున్నారనీ, అందుకే యువతరానికి ప్రాధాన్యత ఇవ్వాలని డిసైడ్ అయ్యారని సమాచారం. అంటే, సీనియర్లను సలహాలకు మాత్రమే పరిమితం చేసి పార్టీలో కొత్త వారి క్రియాశీలత పెంచాలని కాంగ్రెస్‌హైకమాండ్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది.

ఈసారి కాంగ్రెస్‌పార్టీలో సీనియర్‌పోటీదారులు చాలా తక్కువగా ఉన్నారనే చెప్పవచ్చు. 71 ఏండ్ల వయస్సు గల జీవన్‌రెడ్డి లాంటి కొంత ఒకరిద్దరు మాత్రమే బరిలో నిలుస్తున్నారు. అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థుల సగటు వయస్సు 50 ఏళ్లుగా చెప్పవచ్చు. ఇప్పటి వరకు ప్రకటించిన అభ్యర్థుల్లో 100 మంది అభ్యర్థుల్లో యాభై శాతం వరకు అలానే ఉన్నారు. పాలకుర్తి అభ్యర్థిగా ఉన్న మామిడాల యశస్విని రెడ్డి హైదరాబాద్‌లోనే జన్మించారు. ఇక్కడే బీటెక్ పూర్తి చేశారు. వివాహం తర్వాత అమెరికాలోని తన అత్త ఝాన్సీరెడ్డి సొంత కంపెనీ బాధ్యతలు చూసుకుంటున్నారు. ఇక 1997 నవంబర్ 1న జన్మించిన రోహిత్‌రావు ఎంబీబీఎస్ చదివారు. గైనకాలజీ, పీడియాట్రిక్‌లో గోల్డ్‌మెడల్ సాధించారు. భార్య శివానిరెడ్డి, కుమారుడు క్రియాంష్ ఉన్నారు. అయితే ఇద్దరు యువ అభ్యర్థులు తమ ప్రచారంలో దూసుకుపోతున్నారు. పాలకుర్తిలో ఎంతో సీనియర్ అయిన ఎర్రబెల్లి దయాకర్‌రావుకు యశస్వినిరెడ్డి సోమవారం నిర్వహించిన తన ఫస్ట్‌ప్రచార ర్యాలీలోనే చుక్కలు చూపించారు. మైనంపల్లి రోహిత్ ఇప్పటికే మెదక్‌జిల్లాలో తనదైన శైలిలో ప్రచారంలో దూసుకుపోతూ పద్మాదేవెందర్‌రెడ్డిని బెంబేలెత్తిస్తున్నారు.